మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు : జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

పరీక్షల కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయిన సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,వనపర్తి నందు గల సివి రామన్ జూనియర్ కళాశాల మరియు త్రివేణి జూనియర్ కళాశాల ల నందు గల పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు.పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు.

కళారంగంలో విశిష్టస్థాయిలో పద్మశ్రీ అవార్డు పొందడము గర్వకారణం :జిల్లా కలెక్టర్

గద్వాల్ ప్రతినిధి ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: వివిధ కళారంగాలలో విశిష్ట సేవలందించి జాతీయ స్థాయిలో పద్మశ్రీ అవార్డు పొందడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. గురువారం స్థానిక బాలభవన్‌లో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు, కళాకారులు జాతీయ స్థాయి లో పద్మశ్రీ అవార్డు పొందడం చాలా గొప్ప విషయమన్నారు. కళారంగాలు చాలా గొప్పవని, ఏదైనా ఒక రంగాన్ని ఎంచుకుని ఆ రంగంలో విశేష కృషి చేసి విజయం సాధించినట్లయితే జీవితం సార్థకం అయినట్లేనన్నారు. నేటి విద్యార్థులందరు వీరిని స్ఫూర్తిగా తీసుకుని వివిధ రంగాలలో విశేష కృషి చేసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కవి, రచయితగా కూరెళ్ల విఠలాచార్య, హరికథ కళాకారి నిగా ఉమా మహేశ్వరి రంగాలలో ఎనలేని విశిష్ట సేవలందించి జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు జి.చెన్నకేశవ రెడ్డి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలందర్ భాష, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో మాక్ పోలింగ్ నిర్వహించండి..

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: ఎన్నికల అవగాహన కార్యక్రమం స్వీప్‌లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు మరియు ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్న కలెక్టర్ ఆదేశాలతో డీఆర్డీఓ అధికారులు విద్యార్థులకు ఓటు విలువ తెలియజేసేలా నేడు పలు విద్యా సంస్థల్లో మాక్ పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో విద్యార్థులు తెలుసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు డీఆర్‌డీఓ పీడీ చిన్న ఓబులేష్ తెలిపారు.

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : మార్చి 18వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 38 పరీక్షా కేంద్రాలలో మార్చి 18 నుండి ఏప్రిల్ ఒకటి వరకు ఉదయం 9.30 గం.ల నుండి 12.30 వరకు జరిగే పదవతరగతి పరీక్షలకు 7678 మంది హాజరవుతారని తెలిపారు. వారిలో 95 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారని తెలిపారు. 38 మంది చీఫ్ సూపరింటెండెంట్, 38 మంది డిపార్టుమెంటల్ అధికారులు, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఉంటారని తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఎబిసిలుగా విభజించి వాటి స్ట్రాంగ్ రూమ్ నుంచి జిల్లాలో 10 రూట్స్, డిస్పాచ్ ఆఫ్ క్వశ్చన్ పేపర్స్, 10 స్టోరేజ్ పాయింట్స్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. స్ట్రాంగ్ రూం దగ్గర సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పోలీస్‌శాఖ, డ్రింకింగ్ వాటర్, డిపిఓ చూడాలని,ఆర్టీసి వాళ్లు బస్సు సౌకర్యం కల్పించాలని పవర్ సప్లై విద్యుత్ శాఖ చూసుకోవాలి. పోస్టల్ శాఖ వాళ్లు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీ లింగయ్య, డీఈఓ అబ్దుల్ గని, డిటిఓ యాదగిరి,ఆర్టీఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు 208 మంది గైర్హాజరు

పరీక్షా కేంద్రంలో తనిఖీ నిర్వహిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంతరం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయి. జిల్లాలో రెండవ రోజు 33 పరీక్ష కేంద్రాలలో జరిగిన రెండవ సంవత్సరం మొత్తం 9852 మంది విద్యార్థులకు గాను 9644 మంది హాజరయ్యారు. 208 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. హాజరైన వారిలో మొ త్తం సం.7986జనరల్,1676 ఒకేషనల్ విద్యార్థులున్నారు. ద్వితీయ సంవత్సరం తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్ సబ్జెక్టులకు పరీక్ష నిర్వహించబడింది. ఇంటర్ బోర్డు నియమ నిబంధన ల మేరకు పరీక్షలు ఉదయం 9 గం.ల నుంచి మధ్యాహ్నం 12 గం.ల వరకు నిర్వహించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు కోసం ఏర్పాటు చేశారు. పరీక్షల సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8.30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ చర్యలు చేపట్టారు. ఇంటర్ బోర్డు అధికారుల బృందం జడ్చర్ల తదితర ప్రాంతాల్లో పర్యటించారు. డిఐఈఓ నేతృత్వంలో డీఈసీ బృందం పలు ప్రైవేట్ కళాశాల కేంద్రాలను సందర్శిం చారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీఎస్ డిపార్టు మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిటింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవిందర్ తదితర అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్యేల చలో కరివెన నేడు..!!

భూత్పూర్,ఫిబ్రవరి29,ప్రభాతవార్త : మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రు.27వేల కోట్ల నిధులు వెచ్చించి ఒక ఎకరాకు కూడా నీరందించలేకపోయిందని,మాజీ సీఎం కేసీఆర్ జలదోపిడిని ఎండగట్టేందుకు శుక్రవారం(మార్చి ఒకటవ తేదీన) చలో కరివెన నిర్వహిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు,దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) తెలిపారు.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింది వేల కోట్ల నిధులు దోపిడి చేసిన మాజీ సీఎం కేసీఆర్ పాలమూరు జిల్లా ప్రజలకు చేసిన మోసంపై కాం గ్రెస్ చలో కరివెన నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్.పార్లమెంట్ పరిధి లోని ఆరుగురు ఎమ్మెల్యేలు పాల్గొంటారని,ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఎమ్మెల్యే,సీడబ్లుసీ ప్రత్యే క ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి హాజరౌతారని జీఎంఆర్ తెలిపారు.పాలమూరు పార్లమెంట్ పరి ధిలోని ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి కేసీఆర్ చేసిన మోసాన్ని అందిరికి బహిర్గత పర్చాలని ఎమ్మెల్యే జీఎంఆర్ పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌కు బిగ్ షాక్..!

- బీజేపీలో చేరిన ఎంపీ రాములు, జెడ్పీటీసీ భరత్
- అదేబాటలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి,పురుషోత్తం రెడ్డి
- మోడీ నాయకత్వంలో పని చేయాలనే : ఎంపీ రాములు

బీజేపీలో చేరుతున్న ఎంపీ రాములు

పార్టీలో చేరుతున్న జెడ్పీటీసీ భరత్

పార్టీలో చేరుతున్న జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలో బీఆర్ఎస్‌కు మరో దెబ్బ తగిలింది. ఎంపీ రాములు గురువారం ఢిల్లీలో బీజేపీలో చేరారు. ఆయనతోపాటు కుమారుడు జెడ్పీటీసీ భరత్ కమలం గూటికి చేరారు. వీరితోపాటు వనపర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి కమలం గూటికి చేరారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,తెలంగాణ రాష్ట్రవ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్, కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ,పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రాములు మాట్లాడుతూ బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉందని, మోడీ నాయకత్వంలో పని చేయాలను ఉద్దేశంతోనే పార్టీలో చేరానని,ఎవరిని అవమాన పర్చడానికి కాదని స్పష్టం చేశారు. దేశానికి సేవ చేయడానికే భరత్ రాజకీయాలోకి వచ్చారని తెలిపారు. యావత్ ప్రపంచం నేడు భారత్ వైపు చూస్తుందని, తన నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎస్సీ వర్గీకరణ కోసం కృషి దళితవర్గాలకు న్యాయం జరుగుతుందని నమ్మకం తనకుందని,ఏపార్టీలో ఉన్నా ప్రజాసేవే తనకు ముఖ్యమన్నారు. మోడీ నాయకత్వంలోని ప్రతి పథకాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్తానని, బాగా పని చేస్తాడు అని మోడీతో చెప్పించకునేలా ముందుకెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతు రాములు మచ్చలేని నాయకుడని, తెలంగాణ మోడీ మయం కానుందన్నారు. బీఆర్ఎస్ మునిగిపోయిన పడవ అని ఎద్దేవా చేశారు. గత పదేండ్లుగా మోడీ రాష్ట్రానికి ఎన్నో నిధులు ఇచ్చారని గుర్తుచేశారు. తరుణ్‌చుగ్ మాట్లాడుతూ ప్రతి రోజు దేశంలో ఏదో ఒక ప్రాంతం నుంచి మోడీ కోసం పని చేసేవారు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పేదలకు ఇల్లు, గ్యాస్, నీళ్లు , మరుగుదొడ్లు నిర్మిస్తున్నారి చెప్పారు. దేశ ఖ్యాతి, వికసిత్ భారత్‌య లక్ష్యాన్ని, పేదరిక నియంత్రణకు మోడీ చేసునతన్న కృషికి బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు.

దేశప్రగతి మోడీతోనే సాధ్యం..!!

- 2047నాటికి భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్..
- తెలంగాణలో వీస్తున్న బీజేపీ పవనాలు..
- ప్రధానిగా మోడీ హాట్రిక్ కొట్టడం ఖాయం..
- భూత్పూర్‌లో మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్

భూత్పూర్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్

భూత్పూర్,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : భారత దేశ ప్రగతి ప్రధాని నరేంద్రమోడీతోనే సాధ్యమని,మోడీ నాయకత్వంలో 2047నాటికి భారత్ ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా నిలుస్తుందని,తెలంగాణలో బీజేపీ పవనాలు వీస్తున్నాయని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మోడీకి పట్టం కట్టడం ఖాయమని,మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోడీ హాట్రిక్ కొడతారని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్ అన్నారు. గురువారం భూత్పూర్‌లో బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాంతికుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ క్షణం తీరిక లేకుండా దేశాన్ని తన కుటుంబంలా చూసుకుంటూ ఆహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.మోడీ నిజమైన దేశభక్తుడని,ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న అయోధ్య రామమందిరాన్ని పునర్నిర్మించి హిందూదేశంలో హిందువులకు ఆదర్శ బంధువుగా పేరు తెచ్చుకున్నారని,ప్రధాని మోడీ ఉత్తరావనిలో మంచి పేరు తెచ్చుకుని దక్షిణాది రాష్ట్రాలలో కూడా జనాల్ని తనవైపు లాక్కున్నారని తెలిపారు.రెండు సార్లు అవకాశం వదులుకున్న తనకు పార్టీ అధిష్టానం మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి అభ్యర్థిగా టికెట్టు ఇస్తుందనే నమ్మకం ఉందని,పార్టీ సీనియర్ నాయకులు డీకే అరుణ,ఎపి జితేందర్‌రెడ్డిలు ఇదివరకు ఒకటి,రెండు మార్లు ఎంపిలుగా పనిచేశారని,ఈసారి పాలమూరు టికెట్టు తనకే వస్తుందనే ధీమాను శాంతికుమార్ వ్యక్తం చేశారు.అధిష్టానం తనకు టికెట్ కేటాయిస్తే అరుణ,జితేందర్‌రెడ్డిలతో పాటు పార్టీనాయకులు,కార్యకర్తలు తమ సంపూర్ణ మద్దతిస్తారని పేర్కొన్నారు.

రేవంత్ ఇంకా ప్రతిపక్షనేతగానే మాట్లాడుతున్నారు : సీఎం హోదాలో ఉండి అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత గానే మాట్లాడుతున్నారని,గత ప్రభుత్వం తెలంగాణలో 6లక్షల కోట్ల అప్పులు మిగిలిస్తే,ఇది తెలిసికూడా రాష్ట్రంలో గెలిచిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రకటించి అమలు చేయలేక అవస్థలు పడుతోందని,సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌పై చాలెంజ్‌లు విసురుతున్నారని,ఒక్కసీటు గెలవండని చాలెంజ్‌లు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు అమలు చేస్తునే కాంగ్రెస్ కొత్త పథకాలు అమలు చేయాలే కాని ఉన్న పథకాలకు కోతలు విధించడం,రద్దు చేయడం వంటి చర్యలు చేపడితే కక్షసాధింపు చర్యే అవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి ఇది మానుకోవాలని అన్నారు.మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సుదర్శన్‌రెడ్డి,ఎగ్గని నర్సింహులు సాగర్,మద్దిగట్ల రవీందర్‌రెడ్డి,పార్టీ భూత్పూర్ పట్టణ అధ్యక్షుడు గంగాపురం రవీందర్,రూరల్ అధ్యక్షుడు రాంరెడ్డి,పార్టీ మీడియా ప్రతినిధి గొడుగు అంజనేయులు,పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్తూర్ సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

సంబంధించిన అధికారులతో అవగాహన కార్యక్రమం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరిం డెంట్‌లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించాలని సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా విద్యాశాఖ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఎంఈఒలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్చి 18వ తేది నుంచి ప్రారంభం కానున్న పదవతరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు, అధికారుల బాధ్యతలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవతరగతి వార్షిక పరీక్షల్లో నిర్వహణలో చీఫ్ సూపరిండెంటులు ఎలాంటి అలసత్వం కానీ ఉదాసీనతకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 35 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిల్లో మొత్తం 6906 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్ష కేంద్రాలకు ప్రకారం తీసుకోవడం, తిరిగి సమాధాన పత్రాలను పోస్టు ద్వారా పంపే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. విద్యార్థులకు ఆకస్మాత్తుగా ఏదైనా జరిగినా లేదా, ఏదైనా అత్యవసరం ఉన్నా వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థికి హాల్ టికెట్ జారీ చేసేవిధంగా బాధ్యతలు తీసుకోవాలని ఎంఈఒ లను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈఒ గోవిందరాజులు, ఎ.సి.జి.గణేష్, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు ఎంఈఒలు తదితరులు ఉన్నారు.

కొలవుల జాతర..

- 11,062పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్
- ఉమ్మడి జిల్లాకు 1131పోస్టులు
- మార్చి 4నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు స్వీకరణ

జిల్లా	ఎస్జీటీ	ఎస్ఏ	లాంగ్వేజి పండిట్లు	పీఈటీ	మొత్తం
మహబూబ్‌నగర్	166	45	24	08	243
నాగర్‌కర్నూల్	182	83	18	02	285
వనపర్తి	75	62	09	06	152
గద్వాల	97	39	28	08	172
నారాయణపేట	177	78	23	01	279

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త : ఎట్టకేలకే కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 11062 పోస్టులు ఉండగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు 1131 పోస్టులు రానున్నాయి. ఇందులో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులు కలిపి 697 ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 305, లాంగ్వేజీ పండిట్లు 102, పీఈటీలు 25పోస్టులు ఉమ్మడి జిల్లాకు రానున్నాయి. ఇందులో అత్యధికంగా నాగర్‌కర్నూల్‌కు 285 పోస్టులు రాగా, అత్యల్పంగా వనపర్తికి 152 పోస్టులు భర్తీ కానున్నాయి. డీఎస్సీ అప్లికేషన్‌కు దరఖాస్తు ఫీజు ఒక్కో పోస్టులకు రూ.1000గా ప్రభుత్వ నిర్ణయించింది. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేస్తూ కొత్త పోస్టులు కలిపి నోటిఫికేషన్ విడుదల చేసింది. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలతో అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీఎస్సీ అప్లికేషన్‌కు ఈనెల 4నుంచి దరఖాస్తులు ప్రారంభం కానుండగా ఏప్రిల్ 2గడువు తేదీగా ప్రకటించింది. రానున్న రెండు మూడు రోజుల్లో టెట్ నోటిఫికేషన్ కూడా రానున్నట్లు సమాచారం.

బిజెపిలోకి జక్కా రఘునందన్‌రెడ్డి..!

బిజెపిలో చేరుతున్న జక్కా రఘునందన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : నాగర్‌కర్నూ ల్ జిల్లాలో బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగిలింది. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి కుడి భుజం, నాగర్‌కర్నూల్ నియోజకవర్గ బిఆర్ఎస్ కీలక నాయకులు, డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునంద న్‌రెడ్డి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం ఢిల్లీలో ఎంపి రాములతో పాటుగా బిజెపి జాతీయ నేత తరుణ్‌చుగ్, ఎంపి డా. లక్ష్మణ్, మాజీ మంత్రి డికె అరుణ సమక్షంలో పార్టీలో చేరారు.

జక్కా రాజకీయ ప్రస్థానం...

జక్కా రఘునందన్‌రెడ్డి విద్యార్థి దశనుంచే నాయకుడిగా ఎదుగు తూ వస్తున్నారు. ఎబివిపిలో విద్యార్థి నాయకుడి నుంచి బిజెపిలో ఆయన క్రియాశీలకంగా పని చేశారు. 2006,07 మధ్యన జడ్చర్ల బిజెపి ఇంఛార్జిగా, పార్టీ అధికార ప్రతినిధిగా పనిచేశారు. 2009 లో నాగర్‌కర్నూల్ అసెంబ్లీ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు.ఆతర్వాత పరిణామాల నేపథ్యంలో ఆయన సొంతూరు నేర్లపల్లికి చెందిన తాజా,మాజీ ఎమ్మె ల్యే మర్రి జనార్ధన్‌రెడ్డితోపాటు బిఆర్ఎస్‌లో చేరారు. 2012 లో టిడిపి అభ్యర్థిగా, 2014,2019లో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన మర్రి గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఈ మధ్య కాలంలో జరిగిన అనేక ఎన్నికల్లో నూ జక్కా పాత్ర రాష్ట్రస్థాయి బిఆర్ఎస్ నాయకులకు తెలుసు. గత 2019లో తిమ్మాజిపేట సింగిల్‌విండో ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో జక్కాకు గట్టి పట్టు ఉంది. చాలామంది జక్కాకు అను చరులుగా ఉన్నారు. గతంలో పలు పర్యాయాలు మర్రితో విభేదాలు ఏర్పడినా సమసిపోయాయి.బిఆర్ఎస్, మర్రి గెలుపునకు ఎంతో కృషి చేసినా మర్రి నుంచే అవమానాలు ఎదురయ్యాయన్న ప్రచారం ఉంది. కాగా ఇటీవల కెటిఆర్ నాగర్‌కర్నూల్‌లో జరిగిన సమావేశానికి రాగా ఫ్లెక్సీలో ఆయన ఫొటో ఏర్పాటుచేయకపోవడంతో జక్కా తీవ్ర మనస్థాపానికి గురయ్యారని తెలుస్తోంది. అవమానాలను దిగమింగి మర్రి కోసం పని చేస్తున్నా గత పదేళ్లలో జక్కాకు ఎలాంటి ప్రభుత్వ, పార్టీ పదవుల్లో నూ న్యాయం లభించలేదు. జక్కా అను చరులు ఈ విషయంలో బాధపడుతూ వస్తూ పార్టీ నుంచి బయటికి రావాలని కోరుతున్నా పట్టించుకోలేదు. చివరకు ఇటీవలి ఎన్నికల్లో బిఆర్ఎస్ పరాజయం, దేశంలో బిజెపికి, మోదీకి అనుకూల పరిస్థితులు ఉండటం, అనుచరుల నుంచి ఒత్తిడి అధికం కావడంతో సొంత గూటికి చేరేందుకు జక్కా మొగ్గుచూపారు. దీంతో బిజెపిలో జోష్ నెలకొంది.

బిఆర్ఎస్...మర్రికి శరాఘాతమే...

జక్కా రఘునందన్‌రెడ్డి బిజెపిలో చేరడం ఎంపి ఎన్నికల నేపథ్యంలో నాగర్‌కర్నూల్ అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీకి, ప్రత్యక్షంగా మర్రి జనార్ధన్‌రెడ్డి శరాఘాతంగా మారనున్నాయి. మర్రి విజయంలో జక్కాదే కీలక భూమిక. మర్రికి కుడి భుజంగా పేరుంది. జక్కా లేనిదే మర్రి లేడని, షాడో ఎమ్మెల్యే అనే ప్రచారాలు జరిగాయి ప్రభుత్వ, ఎంజెఆర్ ట్రస్టు పేరిట చేపట్టిన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఎన్నో విభేదాలు వచ్చినా మర్రిని ఆయన వీడలేదు. పార్టీలో పదవులు లభించకున్నా, మర్రి నుంచి సరైన సహకారం లేకున్నా నిబద్ధతతో పని చేసిన జక్కాకు బిఆర్ఎస్‌లో అభిమానులు అధికం. బిజెపిలో జక్కా చేరుతున్నారన్న సమాచారం అందడంతో వేలాదిమంది మద్దతుదారులు, బిఆర్ఎస్ మండల, పట్టణ, గ్రామస్థాయి నేతలు ముఖ్యంగా యూత్ ఆయనకు ఫోన్‌లు చేసి అభినంద

మెగా డీఎస్సీపై హర్షం

గోపాలపేట,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 11 వేల 68 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమని టీఎస్ యుటీఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఊరిలో బడి ఉపాధ్యాయుడు ఉండేలా విద్యారంగాన్ని బలోపేతం చేయడం గొప్ప విషయం అని అన్నారు.మెగా డీఎస్సీ ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్రంలో బీఈడీ పూర్తిచేసిన చాలా మంది నిరుద్యోగులు ఉన్నారని వారందరికీ కూడా ప్రతి పాఠశాలలో ఉపాధి దొరుకుతుందని తెలిపారు.టీఎస్‌యుటిఎఫ్‌ఉపాధ్యాయ సంఘం నాయకులు పేరుపేరునా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ గోపాలపేట ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి హమీద్ ఉపాధ్యక్ష కార్యదర్శులు గంగన్న సూరయ్య గంధం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ప్రకటనపై టిఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం హర్షం

జోగులాంబ గద్వాల జిల్లా టిఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు రమేశ్ కుమార్

ఇటిక్యాల ఫిబ్రవరి29 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ప్రక టించినందుకు జోగులాంబ గద్వాల జిల్లా టిఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం జోగులాంబ గద్వాల జిల్లా టిఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఆర్.రమేశ్ కుమార్, జిల్లా సం ఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూకొత్తగా ఏర్పడినరాష్ట్ర ప్రభుత్వ ము ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగుల పట్ల వారికున్నటువంటి అభిమానం ఆదరణ మెగా డీఎస్సీ విడుదల ద్వారానే తెలుస్తుందని అదే విధంగా నిరుద్యోగులకు డీఎస్సీ ప్రిపేర్ అవుతున్నటువంటి అభ్యర్థులకు మంచి అవకాశం కల్పించడం మంచి శుభ పరిణామన్నారు. అలాగే డీఎస్సీ నిర్వహణ సమయంలోపు ఎలాంటి అవకతవకలు కాకుండా సకాలంలో నిర్వహించి ఫలితాలు విడుదల చేసి నిరుద్యోగులను ఆదుకో వాలనిఅలాగే ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కూడా వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీఎస్‌టీయు ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

గద్వాల్ ప్రతినిధి ఫిబ్రవరి29 ప్రభాతవార్త: అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని మెడికల్ ఆఫీసర్ డా.ఎంజిల్ అన్నారు. బుధవారం ధరూర్ మండలం ఉప్పేరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించి మాట్లాడారు. మార్చి 3వ తేది నుంచి 5 వరకు పోలియో చుక్కల కార్యక్రమం ఉంటుందని అంగన్‌వాడి సెంటర్లవద్ద పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేస్తారని డాక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో గద్వాల్ మండల పరిధిలోని గ్రామాల ఆశ వర్కర్ల సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి సహకరించాలి

ఆత్మకూర్ పురపాలక సంఘం కమిషనర్ నాగరాజు

ఆత్మకూర్ ఫిబ్రవరి29 ప్రభాతవార్త: ఆత్మకూర్ పురపాలక సంఘం పట్టణ అభివృద్ధికి పట్టణంలోని వ్యాపారస్తులు సహకరించాలని పుర పాలక సంఘ కమిషనర్ నాగరాజు వెల్లడించారు. ఈ మేరకు కమిషనర్ గురువారం రోజు ఆత్మ కూరులో విలేకరులతో మాట్లాడుతూ పురపాలక సంఘం అభివృద్ధి కోసం పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా లైసెన్సులను పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని వ్యాపారస్తులందరూ 2023.24 సంవత్సరానికి గాను వృత్తి వ్యాపార లైసెన్సులను తక్షణమే పునరుద్ధరించుకోవాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మార్చి నెలలో వృత్తి వ్యాపార లైసెన్సులను పునరుద్ధరించుకోవాలని లేని పక్షంలో ఎలాంటి నోటీసులు లేకుండానే ఆయా దుకాణాలను సీజ్ చేయబడుతుందని మున్సిపల్ కమిషనర్ నాగరాజు వెల్లడించారు.

నేటి నుంచి ఉచితంగా గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం

ఉప్పునుంతల,ఫిబ్రవరి29 ప్రభాతవార్త: పశువైద్యశాఖ వారి ఆధ్వర్యంలో నేటి నుంచి ఉప్పునుంతల మండలంలో ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలకార్యక్రమం నిర్వహిస్తున్నట్లుపశువైద్యాధికారి డా.నరెందర్ తెలిపారు.నేడు మార్చి1 శుక్రవారం మండలంలోని తాడూరు, 2న వెల్టూరు, 4 పిరట్వాన్‌పల్లి, 5న ఉప్పునుంతల, 6న రాయిచేడు, 7న కంసాన్‌పల్లి, కంసాన్‌పల్లి తండా, 11న గువ్వలోనిపల్లి, 12న జప్తి సదగోడు, 13న కొరటికల్, 14న మర్రిపల్లి, 15న లత్తిపూర్, 16న మొలగర, పెద్దాపూర్, 18న పెనిమిళ్ళ, సిబి తండా, 19న లక్ష్మాపూర్, 20న అయ్యవారిపల్లి, 21న మామిళ్లపల్లి, 22న ఈరట్వాన్‌పల్లి, 23న దాసర్లపల్లి, 26న సూర్యతండా, 27న దాసర్లపల్లి, 28న తిప్పాపూర్, తిప్పాపూర్ తండా, 30నదేవదారికుంట తండా,ఉప్పరిపల్లి గ్రామాలలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి డా. నరెందర్ తెలిపారు. తమ గ్రామాలకు పశువైద్య అధికారుల టీం వచ్చినప్పుడు పాడి రైతులు సకాలంలో వచ్చి టీకా వేయించుకోవాలని పశువైద్యాధికారి డా. నరెందర్ తెలిపారు

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

- చిన్నారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ న్రాయకులు

గోపాలపేట,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త: నూతన పదవీ బాధ్యతలను చేపట్టిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల డాక్టర్ చిన్నారెడ్డిని గోపాలపేట కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ చిన్నారెడ్డిని గోపాలపేట మండల కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ కొంకి వెంకటేష్ సుధాకర్ రావులు కలిసి శుభాకాంక్షలు తెలి యజేశారు.అదేవిధంగా పుష్పగుచ్చం అందజేసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కుంకి వెంకటేష్ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రావు గోపా లపేట టౌన్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ సోషల్ మీడియా ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం పెబ్బెరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు పి.జగదీశ్వర్ రెడ్డి,జిల్లా మాజీ ఎస్సీ సెల్ ట్రజర్ సర్వేష్,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,కొండారెడ్డి,రాజవర్ధన్‌రెడ్డి,హరి కుమార్‌రెడ్డి,శివసాయి, భరత్ పూజారి అంజి,మాజీ డైరెక్టర్ రాములు, మోహన్‌గౌడ్, కంచె రాములు,రాజుగౌడ్, సలీమ్,కురుమూర్తి, రణధీర్‌రెడ్డి, గంధం అంజి, సుగూర్ శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన చింతలమునిరంగస్వామి బ్రహ్మోత్సవాలు

- మహిమలు కల్గిన ఆదిచింతలముని
- వారం రోజుల పాటు జరుగనున్న జాతర మహోత్సవాలు

భూత్పూర్‌లో వెలసిని చింతలమునిరంగస్వామి దేవాలయం, కొలువుధీరిన ఆదిచింతలమునిరంగస్వామి మూల విరాట్

భూత్పూర్,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: హరిమాయలు కల్గిన ఆదిచింతల మునిరంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 29 నుంచి భూత్పూర్‌లో జరుగనున్నాయి.భూలోకంలో భూభారం ఎక్కువైందని, కుల మత అంతరాలు పెరిగిపోయాయని భూమాత త్రిమూర్తులను కోరగా,పరమేశ్వరుడి ఆజ్ఞ మేరకు శ్రీమహావిష్ణువు కలియుగంలో అజ్ఞానులైన మానవులను సన్మార్గంలో నడిపించేందుకు బ్రహ్మదేవుడు,పరమేశ్వరుడు కోరిక మేరకు సాక్షాత్తు శ్రీమహావిష్ణువు భూలోకంలో కులమతాలన్ని ఒక్కటే అని చాటేందుకు ఆదిచింతల మునిగా సమాజంలో అట్టడుగువర్గాలుగా భావించే నిమ్నజాతి మాల కుటుంబంలో జన్మమెత్తి తన మహిమలు చూపాడట.చింతలమునిరంగస్వామి గద్వాల జిల్లా మల్దకల్ మండలం మునిచక్రపురంలో తోటలక్ష్మి దేవి,మాలకేశవదాస్ దంపతులకు జన్మించాడట. అయితే తొటలక్ష్మిదేవి-మాల కేశవదాసులకుఎన్నో ఏళ్లు గా సంతాన భాగ్యం కల్గలేదట.ఎంతో పుణ్యవతి తోట లక్ష్మి దేవి ఒకనాడు అడవికి కట్టెల కోసం వెళ్లగా అక్కడ ఆమెకు దాహం వేసి పక్కన కొండగుహల్లో ఉన్న కొలనులో దాహం సేవిస్తుండగా సప్తరుషులు దర్శన మిచ్చి సామాన్యులకు కన్పించని తమకు నీవు కన్పించావు నీవు అదృష్టవంతురాలివని చెప్పారట,అందుకు తోట లక్ష్మదేవి ఎన్ని నోములు,వ్రతాలు చేసినా పుత్రసంతానంకల్గలేదని చెప్పగా అందుకు సంతసించిన మునులు పుత్ర సంతానం కల్గింగేందుకు ఫలాలు ఇచ్చారట.పండంటి బాలుడి నీకు జన్మిస్తాడు..బాలుడు మీతో కేవలం 12ఏళ్లు మాత్రమే ఉంటాడు.లోక కల్యాణం కోసం బాలుడు సమాజోద్ధారకుడిగా సమాజాన్ని మార్చేందుకు సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మునిరంగస్వామిగా అవతరిస్తాడని చెప్పాడట.సంతసించిన తోటలక్ష్మిదేవి మునులు ఇచ్చిన ఫలాలు భుజించిన కొద్ది నెలలకే తోటలక్ష్మిదేవి గర్భం దాల్చించిందట.తొమ్మిది నెలలు నిండగానే సప్తరుషులు మారువేశంలో సప్తరుషులు మారువేషంలో వచ్చి మల్దకల్‌లో తిమ్మప్ప తిరునాలు జరుగుతున్నాయని,మేము వెళ్తున్నాం..మీరు కూడా రండని ఆహ్వానించారట.అందుకు మిక్కిలి సంతసించిన పుణ్యదంపతులు మల్దకల్‌లోని తిమ్మప్ప జాతరకు రాగా మల్దకల్ తిమ్మప్ప జాతరలో వింతలు చోటు చేసుకున్నాయట,తేరు తూర్పు నుంచి ఎవరి ప్రమేయం లేకుండానే పడమరకు తిరిగిందట. తోట లక్ష్మిదేవికి పురిటినొప్పులు రాగా భర్త మాలకేశవదాసు సహాయం కోసం పలువురిని అర్థించగా ఎవరునూ ముందుకు రాలేదట,అప్పుడు పక్కనే చింతచెట్టు నీడన తోటలక్ష్మి దేవి అందమైన బాలుడి(మునిరంగస్వామి)కి జన్మని చ్చిందట. మునింగ స్వామి పుట్టగానే చింతచెట్టు అటు ఇటూ కదలిందిట,తేరు పడమర నుంచి మళ్లీ తూర్పు వైపుకు యథాస్థితికి తిరిగిందట.పట్టుకతోనే మాయలు చూపిన మునిరంగస్వామి చింతచెట్టుకింద జన్మించినందున ఆది చింతల మునిరంగస్వామిగా పేరొచ్చినట్లు చెబుతారు. పన్నెండేళ్లు నిండగానే తన కుమారుడు తమకు కాకుండా పోతాడని తలచి ఆ తల్లితండ్రులు కుమారుని ఓ ఇంట్లో ఉంచి గదికి తాళం వేయగాలోక కల్యాణం కోసం దేశాటన చేయాలని తలచిన చింతల మునిరంగస్వామి తాళాలు అవంతట అవే తెరుచుకోగా లోక కల్యాణం కోసం ఇంటి నుంచి తల్లితండ్రుల్ని వదిలి బయలు దేరతాడట. కర్నూల్ జిల్లాలోని ఓ గ్రామంలో నల్లగుట్టలో జన్మించిన నల్లపురెడ్డి-అచ్చమ్మల వద్ద చింతలమునిరంగస్వామి పశువుల కాపరిగా కొలువుంటాడట.అలసి తొలసిన మునిరంగడు ఓ చెట్టుకింద సేదతీరగా ఇంతలో నాగసర్పం మునిరంగడికి పడగవిప్పి గొడుగు పడుతుందట. ఇది గమనిం చిన నల్లారెడ్డి మునిరంగడు మహిమలు గుర్తించి మునిరంగడు సామాన్యుడు కాదని సాక్షాత్తు భగవత్ స్వరూపమని అచ్చమ్మకుతెలుపగామునిరంగడినిపనులు చేయించకుండా భక్తితో కొలిచేవారట.నల్లారెడ్డి తనను శిష్యుడిగా చేర్చుకోమని మునిరంగడిని ప్రార్థించగా అందుకు సమ్మతించిన మునిరంగస్వామి తన బోధనలతో అజ్ఞానులైనమానవుల్ని సుజ్ఞానంవైపు మళ్లిస్తాడట .ఒకనాడు చింతలమునిరంగస్వామి తుంగభద్రఏటిగట్టుకు చేరాలని బ్రాహ్మణుల పడవలో కూర్చోగా, బ్రాహ్మ ణులు తాముఉన్నత కుటుంబీకులం,నీవునిమ్న జాతీ యుడవు నీవు పడవఎక్కకూడదని మునిరంగస్వామిని నిర్దాక్షిణ్యంగా పడవనుంచిదించేశారట. అప్పుడు మునిరంగస్వామి పులి చర్మంపై కూర్చుని భగవంతుని ధ్యానించుకుంటూ బ్రాహ్మణుల పడవ కంటే ముందుగానే ఒడ్డుకు చేరుకోగా,ఆశ్చర్యచకితులైన బ్రాహ్మణులు మునిరంగడు నిమ్నజాతీయుడుకాదని సాక్షాత్తుహరిదేవుడని కొలిచాడట.ఇంతటిమహిమా న్విత చింతలమునిరంగ స్వామి దేశాటన చేస్తూ చివరకు బుద్దాపురంలో కొలువు ధీరాడ ట.నాటి నుంచి నేటి వరకు భూత్పూర్‌లో చింత లము నిరంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రతీఏటా మాఘ శుద్ధ కృష్ణపక్ష పంచ మి రోజు నుంచి వారం రోజుల పాటు కొనాసాగు తాయి.భూత్పూర్ మండల ప్రజలే కాకుండా మహ బూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల,వనపర్తి,షాద్‌నగర్,నాగర్‌కర్నూల్ జిల్లాలతో పాటు కర్నాటక,ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తులు తండోపతండాలు తరలివస్తుంటారు.

భూత్పూర్ చింతలమునిరంగస్వామి బ్రహ్మోత్సవాలు : 29న(గురువారం)స్వామి వారి ఆలయ ప్రవేశం.. ఊరేగింపు, మార్చి ఒకటవ తేదీ(శుక్రవారం)న రాత్రికి రథోత్సవం (తేరు), 2ద తేదీన(శనివారం) శకటోత్సవం (బండ్ల ప్రదర్శన), 3న (ఆదివారం) స్వామివారి కల్యాణోత్సవం,4న (సోమవారం) పల్లకి సేవ ప్రత్యేక పూజా కార్యక్రమాలు,అభిషేకాలుచ 5న (మంగళవారం) పుట్టసేవ(ప్రత్యేక పూజ), 6న (బుధవరం) అవభృత అభిషేకం జాతర ముగింపు

ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి

అమరచింత,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: ఉపాధి హామీలో వివిధ గ్రామాలలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను తక్షణమే ప్రభుత్వం భర్తీ చేయా లని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సం ఘం ఆధ్వర్యంలో మండల ఎంపిఓ నరసింహులు వినాశ పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అమరచింత మండలంలోని నూతన గ్రామ పంచాయతీలు ధర్మాపురం,చంద్ర పతాండ,చింత రెడ్డి పల్లి,కృష్ణం పల్లి గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్ లేక ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని తక్షణమే అధికారులు నూతన గ్రామపంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్ లను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ లేని గ్రామాలలో ఉపాధి పనులు జరగడంలేదని పంచాయతీ కార్యదర్శులకు అప్పజెప్పడం వల్ల పనులు నత్తనడకన నడుస్తున్నాయని ఆయన అన్నారు.అలాగే వివిధ గ్రామాలలో ఉపాధి హామీలో పని చేస్తున్న సీనియర్ మోట్లకు ప్రమోషన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు వేసవికాలంలో పనులు కల్పిం చాలని ఆయనరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బెక్కం కురుమన్న, నిశాంత్,బాలస్వామి,రామంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అమలుతో గ్రామాల్లో ప్లెక్సీల తొలగింపు

గ్రామాల్లో ప్లెక్సీలను తొలగిస్తున్న పంచాయతీరాజ్ అధికారులు

ఉప్పునుంతల,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఉపఎన్నికకు షెడ్యూల్ జారీ చేయడంతోఎన్నికల కోడ్ అమలులో భాగంగా జిల్లాఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ పార్టీల ప్లెక్సీలను గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో వివిధ పార్టీల కార్యకర్తలు ప్లెక్సీలను ఏర్పాటు చేశారు. అనంతరం రాష్ట్రం లో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో నియోజకవర్గానికి చెందిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం, డా.వంశీకృష్ణ ఎమ్మెల్యేగా ఎన్నికై నందున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతూ అన్ని గ్రామాలలో భారీగా ప్లెక్సీలు వెలిశాయి. కోడ్‌లో భాగంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో గల రాజకీయ పార్టీల ప్లెక్సీలను తీసి వేస్తున్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సభలు, సమా వేశాలు, ర్యాలీలు, మైకులకు జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి అని మండల తహసిల్దార్ తెలిపారు.

మాట ఇచ్చాము చేసి చూపిస్తున్నాము

అభయహస్తము అందరి నేస్తము : కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయజ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కొత్తకోట ఫిబ్రవరి29 ప్రభాతవార్త: మాట ఇచ్చాము చేసి చూపిస్తున్నామని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయజ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి లు అన్నారు. గురువారం కొత్తకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తరపున మహాలక్ష్మి పథకం ద్వారా పేదలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అదే విధంగా గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్17 2023 రాజీవ్ గాంధీ ప్రాంగణము, తూకుగూడలో కాంగ్రెస్ పార్టీ అభయహస్తము పథకం పేరిట 6 గ్యారంటీలకు హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ గ్యారంటీలను నమ్మి తెలంగాణ ప్రజలు అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన విషయం తెలిసిందే అనిఅన్నారు. ఆ రోజు ఏవిధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇస్తానని మాట ఇచ్చి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందో అదే విధంగా మాట ఇస్తే మడమ తిపని కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. డిసెంబర్ 7న 2023 నాడు ఏర్పడిన ఈ ప్రజాప్రభుత్వం కేవలం 48 గంటలలోనే, డిసెంబరన9,2023 నాటికి మహిళలకు బస్సుల ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం అమలు చేసిందని చెప్పడానికి ఒక కాంగ్రెస్ కార్యకర్తగా గర్విస్తున్నామని తెలిపారు. ఇప్పుడు మళ్లి నిజమైన అర్హులైన లబ్దిదారులకు తెలంగాణ ప్రభుత్వం 500 రూపాయలకు సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకములను లంచానంగా ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వానికి సియమ్ రేవంతన్న రెడ్డికి, ఈ మహాతర కార్యక్రమంలో భాగమైన మా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఎప్పుడు పేదలను ఆదుకునే సోనియమ్మ ఒకప్పుడు కట్టెల పోయితో మహిళలు ఇబ్బంది పడుతుంటే వారికొరకు దీపము పథకం ద్వారా సిలిండర్లను ఇచ్చి వారి కష్టాలను తీర్చిందని తెలిపారు. పోయిన దొర టిఆర్ఎస్ పాలనలో 1200 రూపాయలకు సిలిండర్ ఇస్తే ఏ మాత్రంతగించే ప్రయత్నం చేయలేదు.కాని ఇప్పుడు ప్రజాపాలనలో మహాలక్ష్మి పథకము గృహజ్యోతి పథకంతో మహిళల ముఖములో చిరునవ్వు తెపించడమే కాకుండా నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారము 6956 స్టాఫ్ నర్సులను ఉద్యోగాలు ఇచ్చి, 15750 పోలీసు కానిస్టేబులను నియమించడమే కాకుడా 11062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిబద్ధతకల కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మీ నమ్మకంతో ఏర్పడ్డ ఈ ప్రభుత్వము ఎల్లప్పుడు మీకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంద వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ టికెట్ ఆలన్నకు ఇవ్వాలి

మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుభేషినీ విశ్వేశ్వర్

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ సుకేశిని

కొత్తకోట,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గంలో స్వల్ప మెజార్టీతో ఓటమిపాలైన..మాజీ ఎమ్మెల్యే ఆలన్నకు బిఆర్ఎస్ పార్టీ నుండి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుభేషినీ విశ్వేశ్వర్ కోరారు. గురువారం మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్ నివాసంలో మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి విలేకరులతో మాట్లాడారు...గత 10 పది సంవత్సరాలుగా ఆలాన్న ఎమ్మెల్యేగా ఉంటూ...వెనుకబడ్డ దేవరకద్ర నియోజకవర్గాన్ని పార్టీలకతతంగా కష్టపడి అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆలన్నకు ఎమ్మెల్సీ పదవి వరిస్తే...నియోజకవర్గంలో క్యాడర్‌కు అందుబాటులో ఉండి. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని.. ఎమ్మెల్సీ నిధుల ద్వారా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రతినిధ్యం వహిస్తున్న వార్డులకు..ప్రాంతాలకు నిధులు కేటాయించి ఆదుకుంటారని గుర్తు చేశారు.ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆగిపోయిన పనులను ..గత ప్రభుత్వం కేటాయించిన నిధులను హోల్డ్‌లో పెట్టి దారి మళ్లిచ్చే ప్రయత్నం చేస్తుందని...ఈ విషయం పై శాషన మండలిలో.పోరాడి సాధించే సత్తా...ఆలన్నకు ఉందని చెప్పారు.ఇంతేకాకుండా ఇప్పటికే వెనక బడ్డా దేవరకద్ర నియోజకవర్గాన్ని ఊహించని రీతిలో అభివృద్ధి చేశారని.అదే మాదిరిగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు.ఈ విషయం పై సానుకూలంగా స్పందించి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ టికెట్ ను మాజీ ఎమ్మెల్యే ఆలన్నకు కేటాయించాలని మాజీ సిఎం కేసీఆర్ కి.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి..మాజీ ఆర్థిక శాఖ మాత్యులు హరిషన్నకు కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుభేషినీ విశ్వేశ్వర్ రెండు చేతులు జోడించి నమస్కరించి ప్రార్థించారు.బిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే ఆలన్నకు మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపించి తమ జిల్లా చాటుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల ఫ్లోర్ లీడర్ ఖాజా మైనోద్దిన్,వైస్ ఫ్లోర్ లీడర్ ఎరుకలి తిరుపతయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు పద్మ అయ్యన్న,హోటల్ రాములు యాదవ్,చింతలపల్లి సంధ్య రవీందర్ రెడ్డి,నాగన్న సాగర్,కో ఆప్షన్ సభ్యులు పసీం ఖాన్,15 వ వార్డు యూత్ అధ్యక్షులు ఎండి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మునిరంగస్వామి ఊరేగింపు

భూత్పూర్,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: భూత్పూర్ పట్టణ కేంద్రంలో వెలసిన మహిమాన్విత ఆది చింతలమునిరంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ఆరంభమయ్యాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు స్వామివారి ఊరేగింపును భక్తులు,హరిదాసులు,ప్రజాప్రతినిధులు,ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగానిర్వహించారు.భాజా భజంత్రీలతో,డప్పుల వాయిద్యాలతో అడుగడుగునా నిండు బిందెలతో జలా

కొట్రలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వెల్దండ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: వెల్దండ మండలం కొట్ర గ్రామానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనుగోటి రవీందర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్‌లు టెంకాయలు కొట్టి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని విడతల వారిగా అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, వెంకటయ్య, రవి, కృష్ణ, మౌలాల్, శేఖర్, దస్తగిరి, జంగయ్య, శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన డాక్టర్ యెన్నం హరికాంత్‌రెడ్డి

వెల్దండ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: సీఎం రేవంత్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో యెన్నం ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ యెన్నం హరికాంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. కల్వకుర్తి సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారని డాక్టర్ యెన్నం హరికాంత్‌రెడ్డి తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

వెల్దండ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలందరికి అభివృద్ధి ఫలాలు దక్కుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ రహదారిపై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి విడతల వారిగా అమలు పరుస్తుండటంతో ప్రజలతరుపున కృతజ్ఞతలుతెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులుశేఖర్, మట్ట వెంకటయ్యగౌడ్, కృష్ణ ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, పుల్లయ్య, శ్రీనివాస్‌యాదవ్, ముదిగొండ రమేష్, గోపాల్‌నాయక్, శ్రీను, చెన్నయ్య, శంకర్‌నాయక్, ఖలీల్ తదితరులు ఉన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులతో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

రేవల్లి,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో ఒక గృహ ప్రవేశం కార్యక్రమంలో భాగంగా వచ్చిన మాజీ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,గ్రామంలో సామాజిక విజ్ఞాన కళాశాల, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన బీఎస్సీ కమ్యూనిటీ సైన్ విద్యార్థినుల ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని సందర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకొని అనంతరం వారితో ముఖాముఖీ అయి మాట్లాడుతూ భవిష్యత్తులో వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత గురించి స్ఫూర్తిదాయకమైన మాటలతో విద్యార్థినిలకు మార్గనిర్దేశం చేశారు.కళాశాల అధ్యాపకురాలు రాధిక దాములురి.సుప్తా సర్కార్ గ్రామ మాజీ సర్పంచ్‌లు రమేష్,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అద్దం కురుమయ్య గ్రామ నాయకులు మధుసూదన్ రెడ్డి,సత్తార్,గుంట్టి బిచ్చయ్య,మద్దిలేటి,మల్లయ్య మరియు విద్యార్థినీలు ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కొత్తకోట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త: కొత్తకోట మండలం పామాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల గురువారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం ఉపాధ్యాయులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు.డీఈఓగా. పి అను, ఎం ఈఓగా ఈ వైష్ణవి, ప్రధానోపాధ్యాయులుగా దినేష్,ఉపాధ్యాయులుగా అక్షిత,ఉమా శ్రీచిత్ర, శివ లీల, ప్రశాంతి,ధరణి,వైష్ణవి,సంపత్ కుమార్, శివకుమార్, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కేలక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి ఏటా స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు పృథ్విమాత,నుశ్రాత్ బేగం,శరత్ కుమార్, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించాలి

కొత్తకోట ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించి స్థిరపడాలని అందుకు ఇంటర్మీడియట్ అత్యం కీలకమని మండల ప్రత్యేక అధికారి పుట్ట యుగేందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు కొత్తకోట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైనందున విద్యార్థులకు సమయానికి భోజనం అందించి సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకునేలా చూడాలని అవసరమైతే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కూడా కల్పించాలని వసతి గృహ సంక్షేమ అధికారి సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఈ సంవత్సరం ప్రభుత్వ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. చదువులు వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు కూడా ఉత్తీర్ణులు అయ్యే విధంగా చూడాలని అన్నారు.అనంతరం వసతి గృహ ఆవరణ పరిసరప్రాంతాలువంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

ఉపాధి పనులను పరిశీలించిన డిఆర్‌డిఓ

బిజినేపల్లి,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : మంగనూరు, గంగారం గ్రామాల్లో నడుస్తున్న ఉపాధి హామీ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చిన్న ఓబులేసుగురువారం పరిశీలించారు.ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న కాలువ పూడికతీత పనులను పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలకు సంబంధించి మస్టర్ వెరిఫికేషన్ చేసి కూలీలు పనిగంటలు ఎక్కువగా చేసినట్లయితే అధిక వేతనాన్ని పొందే అవకాశం ఉందని సూచించారు. రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా పని ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేసుకోవడం త్రాగునీరు గ్లూకోస్ వంటి వాటిని ఖచ్చితంగా పని ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీని సందర్శించి ఎండలు ఎక్కువగా ఉన్నందున సేడ్ నెట్‌ను ఏర్పాటు చేయాలని సైన్‌బోర్డు పెట్టాలని క్రమం తప్పకుండా నీరందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎపిఓమల్లికార్జున్, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి విమల పాల్గొన్నారు.

సాంకేతికతను ఉపయోగించి సాక్ష్యాధారాలు సేకరించాలి

- ప్రాపర్టీ నేరాలు జరిగే ప్రదేశంలో పెట్రోలింగ్ నిర్వహించాలి
- ఎన్నికల సమయంలో నమోదైన ఎక్సైజ్ కేసులను త్వరగా పరిష్కరించాలి
- సిఐ, ఎస్సైల సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రితిరాజ్

పోలీస్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రితిరాజ్

ఇటిక్యాల,ఫిబ్రవరి29 ప్రభాతవార్త: ప్రాపర్టీ నేరాలపై పూర్తి దృష్టి సారించి అట్టి కేసులలో సరైన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతికతను ఉపయోగించి త్వరగా కేసులు చేదించాలని జిల్లా ఎస్పీ రితిరాజ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ కోదండపుర్ లోని అలంపూర్ సిఐ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పెండింగ్‌లో ఉన్న ఎన్‌బిడబ్ల్యుఎస్ ఎగ్జిక్యూట్ గురించి, ఎన్నికలలో ఎక్సైజ్, ఎంసిసి వాయిలెన్స్ కేసుల గురించి, ప్రాపర్టీ కేసులు, పెండింగ్ యుఐ, అరెస్టు, పెండింగ్ కేసులపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీరితిరాజ్ మాట్లాడుతూ ప్రాపర్టీ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నేరాలు జరిగిన వెంటనే తగిన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను త్వరగా చేదించాలని సూచించారు. ఇటువంటి కేసులలో రిపీట్ నేరస్థులకు బెయిల్ రాకుండా పిపి ఒపీనియన్ తీసుకుని మెజిస్ట్రేట్ రిపోర్టు పెట్టాలని ఎస్సైలను ఆదేశించారు.ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో తరచూ ప్రాపర్టీ నేరాలు జరిగే ప్రాంతాలను ఎంపిక చేసి అక్కడ పెట్రోలింగ్‌తో పాటు రాత్రి సమయంలో ఫుడ్ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఆయా ప్రాంతాలలో ప్రజలతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సిసి కెమెరాలు లేనిచోట సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ఆయా ప్రాంతాలలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, వాహనాల తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నేను సైతంకార్యక్రమంలోభాగంగా ఆయాషాప్స్‌లలో,వ్యాపార సముదాయాలలో సిసి కెమెరాలు చేసుకునేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గత ఎన్నికల సమయంలో నమోదైన ఎక్సైజ్ కేసులలో పెండింగ్‌లో ఉన్న వాటికి ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు తెప్పించుకుని కేసులను పూర్తి చేయాలన్నారు. ఎంసిసి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) కేసులలో, ప్రాపర్టీ సీజ్డ్ కేసులలో త్వరగా విచారణ పూర్తిచేసి కోర్టులలో చార్జిషీట్ వేయాలని సూచించారు. ఇతర జిల్లాల, రాష్ట్రాలకు సంబంధించిన నిందితులను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వారిని పట్టుకుని పెండింగ్‌లో ఉన్న ఎన్‌బిడబ్ల్యుఎస్‌లను ఎగ్జిక్యూట్ చేయాలని ఆదేశించారు. ఇసుక, మొరం (మట్టి) అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.యుఐలో ఉన్న ప్రాపర్టీ కేసులను పరిశీలించి కేసులలో వెంటనే విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ వేయాలని సూచించారు. జాతీయ రహదారిపై పెట్రోలింగ్‌ను మరింత పెంచాలని అలంపూర్ సిఐని ఆదేశించారు. ఆయా కేసులలో అరెస్టు పెండింగ్‌కు గల కారణాలను తెలుసుకుని కేసుల్లో అరెస్టు పెండింగ్ లేకుండా ఉండేందుకు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డి.ఎస్పీ కె.సత్యనారాయణ, అలంపూర్ సిఐ రవిబాబ గద్వాల సిఐ టాటా బాబు, ఎస్పీ సిసి లోహిత్‌కుమార్, అలంపూర్, ఇటిక్యాల, ఉండవెల్లి, కోదండపూర్ఎస్సైలుస్వాతి,వెంకటేష్,నాగరాజు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షల నిర్వహణ పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లదే

- నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు

సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందిగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు ప్రధాన పాత్ర పోషించాలని, ఉదాసీనతకు వీల్లేదని నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో జిల్లా విద్యాశాఖ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. మార్చి 18 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు, అధికారుల బాధ్యతలపై డీఈఓ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు ఎలాంటి అలసత్వం కానీ, ఉదాసీనతకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 59 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిల్లో మొత్తం 10500 మందివిద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలు తరలించడం, వాటిని పరీక్ష కేంద్రంలో లెక్క ప్రకారం తీసుకోవడం, తిరిగి సమాధాన పత్రాలను పోస్టు ద్వారా పంపేవరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో మాత్రమే ప్రశ్న ప్రత్నాలను తెరువాలన్నారు. సంబంధింత కేంద్రాలకు చెందిన ప్రశ్న పత్రాల కోడ్‌ను జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. అధికారులు తప్పనిసరిగా పరీక్షల షెడ్యూలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 2 రోజుల ముందు పరీక్ష కేంద్రాలను శుభ్రం చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో కాపీయింగ్ జరగకుండా పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పరీక్షలకు కేవలం 18 రోజులు మాత్రమే ఉందని, అప్పటి వరకు విద్యార్థులను పూర్తి స్థాయిలోపరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు 10/10 జి.పి.ఎ సాధించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎ.సి.జి రాజశేఖర్‌రావు, సెక్టోరల్ అధికారి షర్ఫుద్దిన్, నోడల్ అధికారి కుర్మయ్య,సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు తదితరులు ఉన్నారు.

సమావేశానికి హాజరైన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు

నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌పై బీజేపీ జెండా ఎగరేస్తాం

-కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ వై.శేఖర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ కన్వీనర్ వై. శేఖర్‌రెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి29 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌పై బీజేపీ జెండా ఎగరవేస్తామని కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ వై. శేఖర్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు, కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, జిల్లాకు చెందిన జక్క రఘునందన్‌రెడ్డి తదితర నాయకులు బీజేపీలో చేరడం శుభ పరిణామమన్నారు. రాములు అనేక సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై దళిత వర్గాల్లో వారి హక్కులకై నిరంతరం కృషి చేసిన నేతగా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. దేశంలో మోడీ అవలంభిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరినందుకు వారికి కార్యకర్తల తరుపున సా్వగతం పలకడం జరుగుతుందన్నారు. మాజీ మంత్రి వర్యులు డీకే అరుణ, తల్లోజు ఆచారిల ఆధ్వర్యంలో ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో కేంద్రమంత్రి వర్యులు రాజీవ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలోబుధవారం పార్టీలో చేరారని ఆయన పేర్కొన్నారు.సమావేశంలో బీజేపీ నాయకులు మొగిలి దుర్గప్రసాద్, పట్టణ అధ్యక్షులు నరసింహ, మోహన్‌రెడ్డి, బృంగి వివేకానంద, జంగయ్య యాదవ్, రామస్వామి, చందు, పరమేష్‌గౌడ్, శ్రీకాంత్‌చారి, చింటూ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలి : సీఐ

కల్వకుర్తి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్లను సీఐ నాగార్జున చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జున మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న, ఉపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, శివ, ప్రసాద్, సాయిబాబా, సభ్యులు రవి, నరేష్, సాయి, శివ తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఎల్ఓసీ అందజేత

వెల్దండ,ఫిబ్రవరి29 ప్రభాతవార్త:మండలపరిధిలోని బర్కత్‌పల్లి గ్రామానికి చెందిన నెంట భీరయ్య గత నెల రోడ్డు ప్రమాదంలో గాయ పడి ఆసుపత్రిలో చికిత్స పొందారు.వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యుల వినతి మేరకు ఎమ్మెల్యే రూ.2.50లక్షల ఎల్ఓసీని గురువారం ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

ద్విచక్ర వాహనంపై నుంచి క్రింద పడి వ్యక్తి మృతి

వెల్దండ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: ద్విచక్ర వాహనంపై నుంచి క్రింద పడి ఝార్ఖండ్ రాష్ట్రం గిరిడ్ జిల్లాలోని మణికంద గ్రామానికి చెందిన బాగ్దేవ్ తూరి (37)మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ రవి తెలిపిన వివరాల ప్రకార... రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన చీమర్ల వెంకటరెడ్డి వద్ద బాగ్దేవ్ తూరి తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. బుధవారం రాత్రి తన వ్యక్తిగత పనుల నిమిత్తం చీమర్ల వెంకట్‌రెడ్డి వద్ద బైక్ తీసుకొని వెల్దండ మండలం నగరగడ్డ తాండ వద్ద మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనాన్ని అదుపు చేయలేక క్రింద పడిపోయాడు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టంఅనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య పంతుదేవీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తల్లిని కడతేర్చిన తనయ!

మృతి చెందిన కలివెన కాకి వెంకటమ్మ

భూత్పూర్,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: కన్నతల్లినే కడతేర్చిన ఓ కూతురు ఉదంతం భూత్పూర్ మండలం కరివెన గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. భూత్పూర్ పోలీస్ సీఐ రామకృష్ణ కథనం ప్రకారం గ్రామానికి చెందిన కాకి వెంకటమ్మ(60)కు కాకి నారమ్మ అనే కూతురు ఉంది.కొన్నేళ్ల క్రితం నారమ్మ భర్త వదిలేయగా నారమ్మ తల్లి వద్దనే ఉండేది.అయితే నారమ్మ తాగుడుకు బానిసై అనునిత్యం డబ్బుల కోసం తల్లి కాకి వెంకటమ్మతో గొడవపడేది. గురువారం కూడా డబ్బుల విషయంలో గొడవ పడి వీరిరువురు చేను వద్దకువెళ్తుండగా డబ్బులు ఇవ్వడంలేదనే అక్కసుతో తల్లి కాకి వెంకట మ్మను కూతురు కాకి నారమ్మ దొడ్డు కర్రతో తలపై గట్టిగా మోది బాధ డంతో వెంకటమ్మకు తలకు బలమైన గాయాలు కాగా ఆమెను వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందింది.మృతురాలి కుమారుడు కాకినర్సింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ రామకృష్ణ ఆదేశాల మేరకు ఎస్సై శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసును పరిశీలిస్తున్నారని,కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

పెద్దమందడి,ఫిబ్రవరి29,ప్రభాతవార్త : పెద్దమందడి మండలం మనిగిళ్ళ గ్రామానికి చెందిన హరిజన్ ముప్పూరి మన్నెం గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు.గ్రామ నాయకుడు మేరెడ్డి తిరుపతిరెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5 వేలు గ్రామ నాయకులు ద్వారాఅందజేశారు.ముప్పురి మన్నెం కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఆర్థిక సాయం అందజేసిన వారిలో గ్రామ నాయకులు నరసింహారెడ్డి,సుంచరమోని వెంకటయ్య,రాములు,రాఘవేందర్,ఎం.శేఖర్,బాలకృష్ణ,బోడి కృష్ణయ్య,వెంకటసాయి,టిఎంఆర్ బృందం సభ్యులు ఉన్నారు.

జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో కారుకొండ విద్యార్థినికి మొదటి బహుమతి

బిజినేపల్లి,ఫిబ్రవరి29 ప్రభాతవార్త: 2023,4 సంవత్సరానికి గాను ఆన్‌లైన్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి తన ప్రతిభను కనబరిచారు. ఎండి సానియా 7వ తరగతి విద్యార్థినికి అగ్రికల్చర్ ఇరిగేషన్ విత్ సోలార్ సిస్టం అనే అంశంలో ప్రథమ బహుమతి సాధించి ఉపాధ్యాయుల మన్ననలు పొందింది. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయంలో గైడ్ టీచర్ రామకృష్ణతో కలిసి ప్రథమ బహుమతి అందుకుంది. మండల విద్యాశాఖ అధికారి భాస్కర్‌రెడ్డి, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

నిర్దేశించిన సమయంలో ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

- తహసీల్దార్‌లకు కలెక్టర్ సంతోష్ ఆదేశాలు

గద్వాల్ ప్రతినిధి ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: నిర్దేశించిన సమయంలో ధరణి దరఖాస్తులు మార్చి9 వరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కన్ఫరెన్సు హాలులో అన్ని మండలాల తహసిల్దారులు, డిప్యూటీ తాహసిల్దారులతో ధరణి పెండింగు కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణి సమస్యల సత్వర పరిష్కారం కోసం అధికారులను బదలాయించి తాసి ల్దారులు, ఆర్డీవోలకు బాధ్యతలు అప్పజెప్పినట్లు ఆయన తెలిపారు. సమస్యాత్మక ధరణి కేసులు మాత్రమే జిల్లా కలెక్టర్ పరిశీలిస్తారని అన్నారు.మార్చి9వ తేది వరకు తహసిల్దార్ లాగిన్‌లో ఉన్న అన్ని ధరణి దరఖాస్తులనువెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అందుకు అవసరమైన టీమ్‌లను ఏర్పాటు చేసుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈసందర్భంగా మండలాలవారిగాపెండింగులో ఉన్న ధరణి దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించారు. జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) ముసినివెంకటేశ్వర్లు,కలెక్టర్ కార్యాలయంఏఓ భద్రప్ప, అన్ని మండలాల తాహసిల్దార్లు, డిప్యూటీ తాహసిల్దార్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి జడ్పిటిసి సభ్యుడు భీమయ్య

రేవల్లి ఫిబ్రవరి29 ప్రభాతవార్త: రేవల్లి మండల కేంద్రానికి చెందిన జడ్పిటిసి సభ్యుడు భీమయ్య గురువారం డా.జిల్లెళ్ల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో రేవల్లి మండల జడ్పిటిసి బోర్ల భీమన్న,రేవల్లి మండల అభివృద్ధి కోసం కార్యకర్తలు, అంగీకారంతో గాంధీ భవన్‌లో కాంగ్రెస్‌లో చేరిక కావడం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో లక్ష్మణ్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

వెల్దండ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బసనమోని శ్రీను ముదిరాజ్ బంధువులు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని, భైరాపూర్‌లో రాజుయాదవ్ కుటుంబాలను జెడ్పీ వైస్‌చైర్మన్ ఠాకూర్‌బాలాజీసింగ్‌తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నార

పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : జిల్లాలో ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జి.బుచ్చన్న ఏఆర్ఎస్ఐగా ప్రమోషన్ పొంది గురువారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ ఎఆర్ఎస్ఐ ర్యాంక్ వన్ స్టార్‌ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందన్నారు. విధి నిర్వహణలో ఎక్కడ విధులు నిర్వర్తించిన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు. ఎఆర్ఎస్ఐ జి.బుచ్చన్న ప్రమోషన్ పొంది జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, ఆర్ఐ శేఖర్‌బాబు పాల్గొన్నారు.

సైన్స్ దినోత్సవ వేడుకల్లో రాష్ట్రస్థాయిలో పేట విద్యార్థి ప్రతిభ

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని టిఎస్ కాస్ట్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా విద్యార్థి సత్తా చాటారు. ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన పాటల పోటీలలో మరికల్ మండలంలోని తీలేరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని బుజ్జమ్మ రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. 33 జిల్లాల నుండి 396 నామినేషన్లలో నారాయణపేట విద్యార్థి ప్రథమ స్థానం దక్కించుకుని జిల్లాకు పేరు తెచ్చినందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల సానుకూల దృష్టిని పెంచాలని, పాఠశాల స్థాయిలోనే దానికి బీజాలు వేయాలని అన్నారు. ఈ నలె 28న వరంగల్ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రం నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సైన్స్ ఫోరమ్ చేస్తున్న కృషిని అభినందించి, మరిన్ని కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ఉపాధ్యాయులను ప్రేరేపించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, జిల్లా సైన్స్ అధికారి హెచ్.భానుప్రకాష్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్ జిల్లా సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, సివి రామన్ సైన్స్ ఫోరం అధ్యక్షులు బిజి కనకప్ప పాల్గొన్నారు.

దుర్గ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రం రాయిగడ్డ వీధిలోని దుర్గ అమ్మవారి ఆలయంలో నూతన దేవాలయం (గర్భగుడి) నిర్మాణానికి రాయిగడ్డ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శంకుస్థాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు అశోక్ కుమార్ రాగి ప్రత్యేక పూజలు నిర్వహించి శాస్త్రోక్తంగా శంకుప్రతిష్ఠించారు. అర్చకులు సంకల్పం,పుణ్యాహవాచనం,గణపతి పూజ, విష్వక్సేన పూజలు వేత మంత్రోచ్చారణల మధ్య దుర్గ అమ్మవారికి పూలమాలలు,ధూపదీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు యాదాద్రికి చెందిన స్థపతి ఆలయ నిర్మాణానికి అయూవు చూసి ముగ్గపోశారు.ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి రంగం వెంకటస్వామి,మండ్ల దేవన్న,నాయుడు,సింగనమోని ఆంజనేయులు,ఆర్ టీ కిరణ్,బోయిని తిరుమల్,డాన్ మన్యం,నందిమళ్ళ వెంకటస్వామి,చాపల రాములు,తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత అవసరం : లీడ్ బ్యాంకు మేనేజర్

గద్వాల్ ప్రతినిధి ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ అభ్యాసన పాఠశాల యందు గురువారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా రిజర్వ్ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యపు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని పొదుపు చేయడం అలవర్చుకోవాలని అన్నారు. అలాగే ఆర్థిక మోసల పట్ల జాగ్రత్తాగా ఉండాలని అన్నారు. అనంతరం క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.జిల్లా ఉపాధికల్పన అధికారి ప్రియాంక,ఎస్సీ కార్పోరేషన్ ఈడి రమేశ్‌బాబు,ఎంఈఓ సురేశ్‌కుమార్,ప్రధానోపాధ్యాయులు వెంకటనరసయ్య,బ్యాంకు సిబ్బంది భరత్‌లక్ష్మన్న,మధు,సాగర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

అడ్డాకుల ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మద్దూరి చంద్రమోహన్‌రెడ్డి తండ్రి మద్దూరి సత్యనారాయణరెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను గురువారం వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి, వారి యోగక్షేమాలను అడగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల సింగిల్‌విండో చైర్మన్ మద్దూరి జితెందర్‌రెడ్డి, అడ్డాకుల మండల పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాస్‌రెడ్డి, మండల కో ఆప్షన్ ఖాజాగోరి, కెబిఆర్‌గౌడ్, కొండన్న, బొడ్డు రమేష్, డి. శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, జహంగీర్ గోరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ యువ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపగ్రహాన్ని నింగిలోకి పంపే విధానంపై అవగాహన

రాజాపూర్,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : ఉపగ్రహాన్ని నింగిలోకి పంపే విధానంపై అవగాహన సదస్సు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఇస్రో జూనియర్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ జూనియర్ ఇంజనీర్ రఘువర్మ పాఠశాలను సందర్శించారు. అనంతరం ఆయన పాఠశాల విద్యార్థులకు ఐఎఫ్‌పి ప్యానెల్ పరికరం ద్వారా ప్రొజెక్టంపై విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉపగ్రహం గ్రహాన్ని నింగిలోకి ఎలా పంపుతారు,రాకెట్లుఎలా లాంచింగ్ చేస్తారో వివరించారు.వాటిల్లో వాడే గణితఫార్ములా ఎలాఉప యోగిస్తారో, అక్షాంశాలు రేఖాంశాలు ఉపయో గించి ఉపగ్రహాలను రాకెట్ ద్వారా ఛాయా చిత్రాలను ఎలా తీస్తారో తదితర విషయాలను విద్యార్థులకు విడియోల ద్వారా వివరించారుపాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివస్వాములకు అన్నప్రసాద పంపిణీ

బిజినపల్లి,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాలినడకన శ్రీశైలం వెళ్తున్న పాదచారులకు, శివస్వాములకు, సాధారణ భక్తులకు పాలెం వెంకన్న ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కొండాపూర్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం నుండి మార్చి 5వ తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం మడితో కూడిన అన్న ప్రసాదాన్ని స్వాములకు భక్తులకు అందజేస్తున్నట్లు వివరించారు. గౌతపురం శ్రీ విజయ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీ హరిబాలనంద స్వామి వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపణీ చేస్తున్నట్లు కొండాపూర్ సేవా సమితి అధ్యక్షులు చెన్నయ్య, కార్యదర్శి శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు భీమమ్మ, మైసమ్మ,స్వామి వారి సేవకులు, దాతలు, శ్రీవారి సేవకులు బండారు జగదీష్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

బిజినేపల్లి,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : అనారోగ్యం పాలైన పేదింటి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆసరాగా నిలిచి ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన కంపిండ్ల లక్ష్మయ్య అనారోగ్యం పాలై హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక స్థోమత లేని బాధిత కుటుంబం విషయాన్ని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. వైద్యఖర్చులకోసం రెండులక్షల 50వేల రూపాయల ఎల్ఓసి లెటర్‌ను కుటుంబ సభ్యులకు అందించారు. అనారోగ్యం పాలైన కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకి, మాజీ సర్పంచ్ గంగనమోని తిరుపతయ్య కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి నూతన ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట..

పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆలయాల నిర్మాణానికి కృషి అభిమన్యురెడ్డిని అభినందించిన ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

రాజాపూర్,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : చొక్కపేట గ్రామంలో నూతనంగా వెలసిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టను నిర్వహించిన అభిమన్యురెడ్డి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు చూరగొంటున్న చించోడ్ అభిమన్యురెడ్డి మరో అడుగు ముందుకు వేసి ఆలయాలు, కళ్యాణ మండపాన్ని ఏర్పాటుచేసి తనసేవాగుణన్ని చాటుకుంటున్నారని మహబూబ్‌నగర్ జిల్లా ఎంపి మన్నెశ్రీనివాస్‌రెడ్డి,జడ్పర్ల మాజీఎమ్మెల్యే డా.చర్లకోళ్ల లక్ష్మారెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాజాపూర్ మండల చొక్కంపేట గ్రామంలో అభిమన్యురెడ్డి సొంత నిధులతో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని తన నాయనమ్మ రేణుకాదేవి జ్ఞాపకార్థంతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా ఉన్నవారు చాలామంది ఉంటారు కానీ ఇలా సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలిచేవారు కొందరే ఉంటారన్నారు. సేవా కార్యక్రమాలతో రాణిస్తున్న అభిమన్యురెడ్డిని ఈ సందర్భంగా వారు అభినందించారు. అంతకుముందు ఆలయంలో ప్రతిష్టించిన శివయ్యను,నవగ్రహాలను, నాగదేవతలను వారు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన వారి ఇరువురికి చించోడ్ అభిమన్యురెడ్డితో పాటు చించోడ్ గిరిధర్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజాపూర్, బాలానగర్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, పలువురు ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, చొక్కంపేట గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ రామలింగేశ్వర ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు, ఎంపి శ్రీనివాస్‌రెడ్డి

ఎక్కువ మంది కూలీలకు అవకాశం కల్పించాలి:జిల్లా కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు ఎక్కువ మంది కూలీలకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. గురువారం మరికల్ మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం పనులపై డిఆర్‌డిఎ, ఎంపిడిఓ, టెక్నికల్ అసిస్టెంట్‌లతో సమీక్షించారు. మండలంలో గ్రామాల వారిగా ఉపాధి హామీ పనులు ఏం జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాలలో కూలీల సంఖ్య పెంచి పనికి సరిపడా డబ్బులు వచ్చేలా చూడాలని తెలిపారు. ఉపాధి పనుల్లో వందకు పైబడి కూలీల సంఖ్య ఉండాలన్నారు. పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చేసిన పనులపై స్క్రీన్ షాట్ పెట్టాలని అన్నారు. టాంకర్‌కు డబ్బులు ఎవరు ఇస్తున్నారని తక్కువ ఎవరు వస్తే వారి ట్యాంకర్లు వినియోగించుకోవాలన్నారు. ప్రతి మని యాప్‌లో నమోదు చేయాలన్నారు.పై ఆర్డర్ ఇవ్వాలని, జాబ్ కార్డులు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సిసి రోడ్ల గురించి మాట్లాడుతూ ఎక్కడెక్కడ సిసి రోడ్లు వేస్తున్నారు వాటి పనులు పూర్తయ్యాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. సాఫ్ట్‌వేర్ సమస్య లేకుండా చూడాలన్నారు. ప్రతిరోజు లేబర్ హాజరు తీసుకోవాలని కనుమనూరులో తక్కువ మంది లేబర్ ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని ఎక్కువ లేబర్లను తీసుకోవాలన్నారు. అనంతరం కొల్లంపల్లి గ్రామ ప్రైమరీ స్కూల్ జడ్పీ హైస్కూల్‌లను తనిఖీ చేసి మన ఊరు మనబడి క్రింద జరుగుతున్న పనులు, ఎఫ్ఎల్ఎం నుంచి తెలుసుకున్నారు.

పనులపై అధికారులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన బి.దీపారెడ్డి

అలంపూర్ ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:కృషి,సాధించాలని పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అంటూ ప్రతిభకి మారుపేరుకి నిదర్శనంగా జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రానికి చెందిన బి.దీపారెడ్డి ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సొంతం ఒకవైపు చదువుకోవాలనే పట్టుదల ఉద్యోగం సాధించాలనే తపన, మరోవైపు ఆడపిల్లలకు చదువులు వద్దనే ఆరోపణలకు ఎక్కడా కూడా కుంగిపోలేదు. తల్లిదండ్రుల కలను సాకారం చేయాలనే సంకల్పం దాని కోసం మూడేళ్లు నిర్విరామంగా కష్టపడి ఒకటి కాదు. రెండు కాదు ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించింది. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తున్న దీపారెడ్డి స్టోరి ఇది. ప్రభుత్వ కొలువు సాధించాలంటే కృషి పట్టుదల 24 గంటలు అదే ధ్యాసలో చదివితే గాని సాధించలేని పరిస్థితి మనకు నిరంతరం కనిపిస్తుంది. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రానికి చెందిన బి.దీపారెడ్డి ఒకేసారి నాలుగు ఉద్యోగాలను సాధించింది. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న సమయంలో ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వ ఉద్యోగం సాధించినట్లు ఆమె దిశతో తెలిపింది. మా నమ్మకాన్ని నిజం చేస్తు ఆమె సాధించిన ఈ విజయాలు మమ్మల్ని గర్వించేలా చేస్తున్నాయని తల్లిదండ్రులు దేవసేనారెడ్డి, హేమలత అన్నారు. ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుతున్నప్పుడు తన కూతురుకు వివాహం చేశామని దీపారెడ్డి భర్త పవన్‌కుమార్‌రెడ్డి సహకరించడంతో చదువుకుని ఉద్యోగాలు సాధించినట్లు ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఆడపిల్లలకు చదువులు వద్దనే చాలామంది విమర్శించాలని, వారందరి ముందే శభాష్ అనే విధంగా బాగా చదువుకుని ఒకేసారి నాలుగు ఉద్యోగాల్లో అర్హత సాధించిందని వారి పెదనాన్న సుబ్బారెడ్డి తులసి అన్నారు. చిన్నప్పటి నుండి చదువుకోలేని సంకల్పం ఉండడంతోనే దీప ప్రభుత్వ కొలువులను సాధించింది. విమర్శకులు చేసిన వారే ఇవాళ శభాష్ అంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉద్యోగం కోసం మూడేళ్లు కష్టపడినట్లు దీప తెలిపింది. మానవపాడు గ్రామస్తులు కూడా సంతోషం వ్యక్తం చేసి దీపకు అభినందనలు తెలిపారు. గురుకుల జూనియర్ లెక్చరర్, గురుకుల పీజీటీ ఏకలవ్య మోడల్ స్కూల్ టీచర్, గురుకుల డిగ్రీ లెక్చరర్‌గా కొలువులు సాధించింది. అందులో తనకు ఇష్టమైన గురుకుల డిగ్రీ లెక్చరర్‌గా జాయిన్ అయ్యేందుకు దీప సిద్ధమైంది. ఆడపిల్లలకు చదువులు వద్దంటున్న వారందరికి చదివించాలనే సంకల్పం అందరిలో కల్పిస్తానని ధీమా వ్యక్తం చేసింది. గురుకుల సెక్రటరీ మల్లయ్య భట్టు నేతృత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జాయినింగ్ లెటర్ తీసుకుంటానని ఆమె సంతోషం వ్యక్తం చేసింది.

సాఫ్ట్‌వేర్ కంపెనీలో పాలమూరు విద్యార్థులు..

ఎమ్మెల్యే సహకారంతో క్షేత్రస్థాయి పర్యటన

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బేసిక్ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాల నుండి 52 మంది విద్యార్థులను హైదరాబాద్ పట్టణంలో ఉన్నటువంటి ఇన్ఫోసిస్ కంపెనీ ఎక్స్‌పోజర్ సందర్శనకు తీసుకువెళ్లారు. కార్యక్రమంలో విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో ముఖాముఖి నిర్వహించారు. ఒక్కో విద్యార్థికి ఒక్కొక్క సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను మార్గ దర్శకులుగా నియమించారు. పదవ తరగతి తర్వాత భవిష్యత్తులో సాధించాల్సిన లేదా చేయడానికి అవసరమున్న అన్ని కోర్సులపైన అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి జీవితంలో సాధించాల్సిన లక్ష్యంపై కూడా అవగాహన కల్పించారు. జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడిన తర్వాత సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యతను కూడా విద్యార్థులు తెలుసుకున్నారు. తదుపరి ఇన్ఫోసిస్ ఆవరణలో ఉన్నటువంటి సుమారు 450 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్, అభివృద్ధి పరిచి అటవీ భాగమున అలాగే ఇన్ఫోసిస్‌లోని ఇతర కార్యాలయాలను సందర్శించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంపై జీవితంలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించడానికి గాని ఇష్టపడతారని దాని కార్యక్రమాలు విద్యార్థుల లోపల మానసిక అలాగే అభివృద్ధికి దోహదపడుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సిఎంఓ డా. బాలుయాదవ్ బైకాని, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ కంపెనీలో విద్యార్థులతో డిఇఓ, సీఎంఓ, ఏఎంఓ

ఆడపిల్లలు ఉన్నత స్థాయిలో నిలబడాలి : జిల్లా అధికారి లక్ష్మీబాయి

గోపాల్‌పేట ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: ఆడపిల్లలు బాగా చదివి అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో నిలబడాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీబాయి అన్నారు. గురువారం గోపాలపేట మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. ముఖ్యంగా మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడి ఎండనక వాననక ఎంతో కృషితో తన పిల్లలు బాగా చదువుకుని పెద్ద స్థాయిలో నిలబడాలన్న ఆశ మీరు నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థినిలు చదువు విషయంలో తప్పక ఉపాధ్యాయురాలు కృషిని తీసుకోవాలని కోరారు. విద్యార్థినిలు చదువులో రాణించి ఏ గ్రేడ్ తెచ్చుకోవాలన్నారు. ముఖ్యంగా ఎవరైనా ఆకతాయిలు గాని మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తుంటే వెంటనే 1098 నెంబర్‌కు చైల్డ్ లైన్ సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటారని ఇంకెప్పుడూ ఇబ్బందులకు గురికాకుండా ఉంటారని తెలిపారు. అదే విధంగా యుక్త వయసు రాకముందే వివాహాలు జరపకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కృష్ణ, చైతన్య పిఓఎస్ఐసీ సురేందర్, సూపర్‌వైజర్ వసంత, పాఠశాల ప్రిన్సిపాల్ దీప్తి ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థినీలకు అవగాహన చేస్తున్న లక్ష్మీబాయి

పార్లమెంట్ వ్యవస్థపై అవగాహన ఉండాలి:జిల్లా కలెక్టర్ జి.రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త : ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వం యువజన కేంద్ర సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ జి.రవినాయక్ హాజరై మాట్లాడుతూ అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారత పార్లమెంట్‌ను గురించి వివరిస్తూ చేసిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.యువత పార్లమెంటరీ వ్యవహారాలపై శాసన నిర్మాణ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండి, వినూత్న భావాన్ని ఆవిష్కరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా.విజయ్‌కుమార్ మాట్లాడుతూ మన యువత దేశ అభివృద్ధిని, అభ్యున్నతిని ఆకాంక్షించే విధంగా మున్ముందు అనేక కార్యక్రమాలు జరిగేలా, దీనిలో భాగంగా కళాశాల యువత తమవంతు కృషిని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నిజమైన పార్లమెంట్‌ను తలపించే విధంగా విద్యార్థినిలు మాక్ పార్లమెంట్‌ను నిర్వహించి, అనేక అంశా లను ఉత్సాహంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ గంగాధర్, అమీనా ముంతాజ్ జహాన్, అకాడమిక్ కో ఆర్డినే టర్ లావణ్య, సుధాకర్‌రెడ్డి, మద్దిలేటి, ఇమాన్యుల్, సనా జబీన్ అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జిల్లా యువజన అధికారి శ్రీ కోటానాయక్, అనిల్‌కుమార్‌గౌడ్, రాజేందర్‌గౌడ్ నిర్వహించారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ రవినాయక్

ప్రైవేటు పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 29,ప్రభాతవార్త : వనపర్తి పట్టణం మర్రికుంటలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎన్ఎన్ఆర్ ప్రైవేటు పాఠశాలను గురువారం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి,వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల నుంచి మెరుపైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చందర్ కౌన్సిలర్లు వెంకటేష్ సత్యం సాగర్,యాదగిరి,విభూది నారాయణ, షఫీ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

ఇటిక్యాల ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: మండల పరిధిలోని వల్లూరుగ్రామానికి చెందిన నాగేశ్వర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలిసిన అలంపూర్ మాజీ శాసనసభ్యులు అబ్రహం గ్రామానికి చేరుకుని మృతి చెందిన నాగేశ్వర్‌రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట వడ్డేపల్లి జెడ్పిటిసి రాజు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లెల చిన్నారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు

శ్రీరంగాపురం ఫిబ్రవరి 29 ప్రభాతవార్త: హైదరాబాదులోని మహాత్మజ్యోతిబావూలే ప్రజాభవన్‌లో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష